అధికారులపై దాడికి నిరసన

జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న అధికారులు, సిబ్బంది

మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్ 14: అధికారులపై దాడికి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని టీజీవో ప్రెసిడెంట్ జి.వినోద్‌కుమార్ అన్నారు.విరారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగిచెర్ల గ్రామంలో సోమవారం కలెక్టర్, అదనపు కలెక్టర్, అధికారులపై జరిగిన దాడిని వ్యతిరేకిస్తూ గురువారం కలెక్టరేట్ వద్ద భోజన విరామ సమయంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీజీవో ప్రధాన కార్యదర్శి కురుమూర్తి, ఉపాధ్యక్షులు విజయకుమారి, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

కాలనీ సమస్యలు పరిష్కరించాలి

ఉప్పల్, నవంబర్ 14 : కాలనీల్లో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నాచారం డివిజన్ ఎర్రకుంటలోని బస్తీవాసులు గురువారం కార్పొరేటర్‌ను కలిశారు. ఈమేరకు కార్పొరేటర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బస్తీవాసుల సమస్యల సత్వర పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీవాసులు వాసుదేవరావు, నవీన్, వేణు, రఘు, పూర్ణచందర్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ఉప్పల్, నవంబర్ 14: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నామని ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి అన్నారు. ఉప్పల్ డివిజన్ సూర్యనగర్‌లో కాలనీవాసులతో కలిసి గురువారం కార్పొరేటర్ పర్యటించారు. ఈ సందర్భంగా డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డ్రైనేజీ నిర్మాణంలో ఏర్పడిన సాంకేతిక సమస్యలను పరిష్కరించేలా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ప్రసాద్, మూర్తి, దీక్షిత్, శర్మ, రత్నం, రామకృష్ణ, దేవిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, అనిల్‌కుమార్, శ్రీనివాస్ మల్లేష్, భాస్కర్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పేద క్రీడాకారులకు సహాయం అందిస్తా

టోర్నమెంట్‌ను ప్రారంభించిన బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త తదితరులు

నేరేడ్‌మెట్, నవంబర్ 14: పేద క్రీడాకారులకు సహాయం అందిస్తామని జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు, టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. గురువారం నాగోలులోని ఆర్3 బ్యాడ్మింటన్ అకాడమీ నిర్వాహకులు పిల్లలమర్రి రమేష్ ఆధ్వర్యంలో బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (బ్యాట్) అనుమతితో అండర్ 11,13 టోర్నమెంట్‌ను బ్యాట్ హైదరాబాద్ జాయింట్ సెక్రటరి వంశీధర్‌తో కలిసి గురువారం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కరెడ్ల శ్రీనివాస్ రావు,మల్కాజిగిరి జిల్లా కోశాధికారి హర్షవర్ధన్ యాదవ్, సంయుక్త కార్యదర్శి నాగరాజు, మెదక్‌జిల్లా ప్రధాన కార్యదర్శి సన్యాసిరావు, ఆఫీస్ సెక్రటరి బ్యాట్ పివిఎల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు మైక్‌సెట్ విరాళం

ఉప్పల్, నవంబర్ 14: నాచారంలోని వెస్లీ ప్రభుత్వ పాఠశాలకు మాజీ సైనికుడు సంతోష్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ ఎలైట్ నాచారం అధ్యక్షుడు రాజారెడ్డి, ఎస్ఎస్ఎస్ యువసేన ఆధ్వర్యంలో బ్లూటూత్ లౌడ్ స్పీకర్, మైక్‌ను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా స్వీట్లు పంచిపెట్టారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజ్యలక్ష్మి, కోటేశ్వర్‌రావు, లోకేందర్‌రెడ్డి, రమేష్ పటేల్, సాయిప్రసాద్‌రెడ్డి, సురేందర్, భరత్‌రెడ్డి పాల్గొన్నారు.

శామీర్‌పేటలో వాహనాల తనిఖీలు

శామీర్‌పేట, నవంబర్ 14: మండలంలోని అలియాబాద్ చౌరస్తా, శామీర్‌పేటల్లో గురువారం వాహనాల తనిఖీలు నిర్వహించి మోటర్ వాహనాల నిబంధనలపై వాహనదారులకు శామీర్‌పేట సీఐ శ్రీనాథ్ అవగాహన కల్పించారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 5ఆటోలతో పాటు 13 వాహనాలకు చలానా విధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు హారిక, దశరథ్, ఏఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా గరుడ వాహన సేవ

మేడ్చల్, నవంబరు 14: మేడ్చల్ మండలం రావల్‌కోల్ గ్రామ పరిధిలో ఉన్న జయదర్శిని వేంకటేశ్వర ఆలయ బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా గురువారం సాయంత్రం గరుడ వాహన సేవ ను నిర్వహించారు. స్వామి వారిని గరుడ వాహనంపై ఊరేగించారు.

కాలనీల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

గాంధీనగర్‌లో భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే బండారి శంకుస్థాపన



కాప్రా డివిజన్ గాంధీనగర్‌లో భూగర్భ డ్రైనేజీ పనులకు కార్పొరేటర్ స్వర్ణరాజుతో కలిసి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, నవంబర్ 14: ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని కాలనీల్లో మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం కాప్రాడివిజన్ గాంధీనగర్‌లో రూ.20లక్షలతో చేపట్టే భూగర్భడ్రైనేజీ పనులకు స్థానిక కార్పొరేటర్ స్వర్ణరాజు శివమణితో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల కాలనీల్లో నివసించే ప్రజలకు మౌలికవసతులను కల్పిస్తూ అభివృద్ధిపనులు చేపట్టడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. కాలనీల్లో ఏ సమస్యలున్నా తన దృష్టికి తెస్తే వాటిని తప్పక పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.మహేష్, బీఆర్ఎస్ నాయకులు ఇంద్రయ్య, గిల్బర్ట్, యూత్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యనారాయణ, మల్లారెడ్డి, కాలనీవాసులు, మహిళలు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఏఎస్‌రావునగర్ డివిజన్‌లోని ఉప్పల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు 55 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.24లక్షల 8వేల ఐదువందల రూపాయల విలువైన చెక్కులను ఆయా డివిజన్ల కార్పొరేటర్లతో కలిసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పన్నాల దేవేందర్‌రెడ్డి బన్నాలగీతా ప్రవీణ్‌ముదిరాజ్,బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్‌శేఖర్, నాగేశ్వర్ రావు, మహేశ్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రూప్-3 ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

అంకుషాపూర్‌లోని ఏసీ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన గ్రూప్-3 పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో సైదులు తదితరులు

మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్ 14: అధికారులందరు సమన్వయంతో పనిచేసి గ్రూప్-3 పరీక్ష ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సూచించారు.గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో గ్రూప్-3 పరీక్షలపై అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీఫ్ సూపరింటెండెంట్లు, రూట్ ఆఫీసర్లు, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు, జిల్లా అధికారులకు కేటాయించిన విధులను సమయపాలన పాటిస్తూ, ఎలాంటి లోపాలు లేకుండా పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం కలెక్టరేట్ సమావేశం మందిరంలో గ్రూప్-3 పరీక్షలపై జిల్లా అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ హరిప్రియ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-3 పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీవో

ఘట్‌కేసర్‌రూరల్: ఘట్‌కేసర్ మున్సిపాలిటీ అంకుషాపూర్‌లోని ఏసీ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన గ్రూప్-3 పరీక్ష కేంద్రాన్ని గురువారం కీసర ఆర్డీవో సైదులు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆర్డీవో సైదులు మాట్లాడుతూ జిల్లాలో 115 కేంద్రాల్లో గ్రూప్-3 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఘట్‌కేసర్ మండలంలో 16 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 9.30 గంటలకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, ఒక్క నిమిషం ఆలస్యం అయినా అనుమతించేది లేదన్నారు.

ఉదయం 8.30 గంటల నుంచి పరీక్షా కేంద్రం లోపలికి అనుమతి ఉంటుందన్నారు. అభ్యర్థులకు బయోమెట్రిక్ ఉంటుందని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని చెప్పారు. ఆర్డీవో వెంట ఇన్‌చార్జి ఎమ్మార్వో రాజేందర్, అధికారులు అశోక్ తదితరులు తెలిపారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం:ఎమ్మెల్యే

గౌతంనగర్ డివిజన్ మిర్జాలగూడలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్ సునీత రాముయాదవ్

నేరేడ్‌మెట్, నవంబర్ 14: ఎన్నికల సమయంలో మల్కాజిగిరి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడమే తమ లక్ష్యమని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం గౌతంనగర్ డివిజన్ పరిధిలోని మిర్జాలగూడలో రూ.17లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు రాముయాదవ్, జీహెచ్ ఎంసీ ఏఈ దివ్యజ్యోతి, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్కాజిగిరి: అభివృద్ధిపనులను ఆపితే ప్రజలు తిరగబడతారని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం మచ్చ బొల్లారం కౌకుర్‌లో రూ.68లక్షలతో సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధిపనులను కొందరు అడ్డుపడుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న నీటిని అమ్ముకుంటున్నా అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. చిల్లర రాజకీయాలుచేస్తే ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. వాంబే గృహాల్లో అక్రమంగా ఇండ్లను అమ్ముకునే వారుఆపితే అభివృద్ధిపనులు ఆగవని అన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

మేడ్చల్, నవంబరు 14 : డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించనున్నట్టు మేడ్చల్ ఆర్టీసీ డిపో మేనేజర్ సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఆర్టీసీ ప్రయాణికులకు మెరుగైన సేవలు కల్పించేందుకు, సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా డయల్ యువర్ డీఎంను నిర్వహిస్తున్నామని తెలిపారు. వినియోగదారులు నిర్ణీత సమయంతో 9959226152కు ఫోన్ చేసి, తమ ఫిర్యాదులు, సూచనలు తెలపాలని ఆయన కోరారు.

సమగ్ర సర్వే ప్రక్రియ పరిశీలన

దరఖాస్తు ఫారాలను తనిఖీ చేస్తున్న ఐఏఎస్ ప్రియాంక

ఉప్పల్, నవంబర్ 14 : ఉప్పల్ సర్కిల్ పరిధిలోని సర్వే ప్రక్రియను గురువారం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిప్యూటీ సెక్రటరీ ప్రియాంక పరిశీలించారు. ఈ మేరకు హబ్సిగూడలోని గాంధీ గిరిజన బస్తీ కాలనీలో దరఖాస్తు ఫారాలు, సర్వే వివరాల సేకరణ తీరును పరిశీలించారు. సర్వేకు ప్రజలు సహకరించాలని, వివరాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

సహకార సంఘాలు రైతులను ప్రోత్సహించాలి

71వ అఖిల భారత సహకార వారోత్సవాలను ప్రారంభిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్ తదితరులు

శామీర్‌పేట, నవంబర్ 14: శామీర్‌పేట వ్యవసాయ దారుల సహకార సంఘంలో గురువారం 71వ అఖిల భారత సహకార వారోత్సవాలను ఎంపీ ఈటల రాజేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ద్రేశం 5వ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలంటే కేవలం టెక్నాలజీ, కార్పోరేట్ అంటే సరిపోదని లాభనష్టాలను చూడకుండా పని చేసే వ్యవసాయం, రైతాంగానికి పెద్ద పీట వేయాల్సిన అవసరం ఉందన్నారు. సహకార సంఘాలు రైతులను ప్రోత్సహించాలని, నూతన వంగడాలు, మార్కెటింగ్ వంటి అంశాల్లో కొత్త పెట్టుబడులతో ఆర్థిక పరిపుష్టిని సాధించాలన్నారు. రైతులకు సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం ద్వారా కావాల్సిన అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘ రాష్ట్ర అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, అన్నపూర్ణ, ఏఎంసీ చైర్మన్ నర్సింలుయాదవ్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి, రాంరెడ్డి, రతన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సురేశ్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, కేకే రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ ఐలయ్యాదవ్, డైరెక్టర్లు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

కీసరలో పీఏసీఎస్‌లో..

కీసర: మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో గురువారం అఖిల భారత సహకార వారోత్సవాలను నిర్వహించారు. సహకార వారోత్సవాల్లో భాగంగా సహకార పతాక ఆవిష్కరణను చైర్మన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్‌లు ధర్మ, శ్రీనివాస్‌రెడ్డి, ఎం. మల్లేశ్, మల్లారెడ్డి, సుశీల, సీఈఓ కృష్ణారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాగారాన్ని అభివృద్ధి చేస్తాం

మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్14: నాగారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని 16వ వార్డు నేతాజీ నగర్, సాయి ధరణి ఫేస్-2, గౌరి ఎన్‌క్లేవ్ కాలనీల్లో రూ. 22 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను గురువారం చైర్మన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

నాగారం 16వ వార్డులో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

అక్రమంగా గోవులు తరలింపు

ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 14: అక్రమంగా వాహనంలో తరలిస్తున్న గోవులను స్వాధీనం చేసుకుని డ్రైవర్‌ను అరెస్టు చేసిన సంఘటన ఘట్‌కేసర్ పోలీసు స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ పరశురాం కథనం ప్రకారం.. ఘట్‌కేసర్ పట్టణంలోని యంనంపేట్ చౌరస్తా వద్ద గురువారం ఉదయం వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా హైదరాబాద్ వైపు వెళ్లే ఐషర్ వాహనంలో 73 గోవు లను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. వాహనాన్ని సీజ్ చేశారు. గోవులను జియాగూడ లోని గోశాలకు తరలించినట్లు గుర్తించారు.

గోవులను తరలిస్తున్న మంచాల మండలం దాచ్‌పల్లికి చెందిన డ్రైవర్ ప్రమోద్‌ను అరెస్టు చేయగా,యజమాని షాన్వాజ్‌పై కేసు నమో దు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి

చర్లపల్లి, నవంబర్ 14: చర్లపల్లి డివిజన్ సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించి పనులు చేపడుతున్నామని డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీ సభ్యులు కార్పొరేటర్ బొంతు శ్రీదేవిని కలిసి కాలనీ అభివృద్ధికి చర్యలు తీసుకొవాలని కోరారు. కార్యక్రమంలో కాలనీ ఫౌండర్ విజయ్‌కుమార్, కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు తిరమల కృష్ణాగౌడ్, నర్సింహ, సంయుక్త కార్యదర్శులు గోవర్ధన్, రామిరెడ్డి, కొండల్, ప్రసాద్, శాశ్వత సలహదారుడు నర్సింహగౌడ్, సలహాదారులు మహిపాల్‌రెడ్డి, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు అదృశ్యం

శామీర్‌పేట, నవంబర్ 14: వ్యక్తి అదృశ్యమైన ఘటన శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం వెలుగు చూసింది. పోలీసుల కథనం ప్రకారం.. వనపర్తికి చెందిన తిరుపతి (37)కి ఇద్దరు భార్యలు కాగా డ్రైవిం గ్ చేస్తూ జీవనం సాగిస్తున్నారు. భార్యల మధ్య గొడవ కారణంగా ఈనెల 4న తూంకుంటలోని ఉప్పర్‌పల్లిలో నివాసం ఉంటున్న తన అన్న అబ్బుల్లా దగ్గరికి వచ్చాడు. మరుసటి రోజు కూరగాయలకు వెళ్తున్నాని వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆయన కోసం వెతికినా ఆచూకీ లభ్యం కాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. 5.9 అడుగుల ఎత్తు, మెరున్ కలర్ ప్యాంటు, ఎల్లో కలర్ టీ షర్టు, రౌండ్ ఫేస్, తెలుపు రంగులో ఉంటు తెలుగు, హిందీ భాష లు మాట్లాడుతాడని వివరించారు. ఆచూకీ తెలిసిన వారు శామీర్‌పేట పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ..

నిఖిత (ఫైల్)

జవహర్‌నగర్: ఇంటి నుంచి బయటకు వెళ్లిన బాలిక అదృశ్యమైంది. ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో సైదయ్య కథనం ప్రకారం... జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని సిల్వర్‌సీలైన్‌కాలనీలో నునావత్ అనిత, భర్త శంకర్, పిల్లలతో కలిసి నివాసముంటున్నారు. అనిత కుమార్తె నిఖిత(15) స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పూర్తిచేసి ఇంట్లోనే ఉంటుంది. ఈ నెల 11న ఇంట్లో నిఖిత ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లి ఇంత వరకు తిరిగి రాలేదు. దీంతో ఆమె ఆచూకీ కోసం చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మధుమేహ వ్యాధి నివారణపై అవగాహన

మల్కాజిగిరి, నవంబర్ 14: మధుమేహ వ్యాధి రాకుండా వ్యాయామంతో పాటు ఆహార నిమయాలు పాటించాలని డాక్టర్ ప్రద్న్య కాంట్లే అన్నారు. గురువారం అంతర్జాతీయ మధుమేహ వ్యాధి దినోత్సవ సందర్భంగా మల్కాజిగిరి నుంచి మిర్జాలగూడ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, సత్యనారాయణ, జ్ఞానేశ్వర్, శ్రీనివాస్‌గౌడ్, స్వేత, నాగభూషనం, మహేశ్వరి పాల్గొన్నారు.

నేటి నుంచి అయ్యప్ప ఆలయ వార్షికోత్సవం

కీసర, నవంబర్ 14: కీసరలోని శ్రీ వరాల అయ్యప్ప స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం వేడుకలను ఈనెల 15వ తేదీ నుంచి డిసెంబర్ 26వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని శ్రీ అయ్యప్ప స్వామి సేవా సమితి గురుస్వామి నల్లా బాల్‌రెడ్డి తెలిపారు.

శిల్పారామంలో నృత్యప్రదర్శనలు

ఉప్పల్, నవంబర్ 14: బాలల దినోత్సవం సందర్భంగా ఉప్పల్‌లోని శిల్పారామంలో గురువారం చేపట్టిన కూచిపుడి నృత్యప్రదర్శనలు అలరించాయి. పుష్పాంజలి, నారాయణతే, మహాగణపతిమ్, శ్రీరామచంద్ర, మూషిక వాహన, జతిస్వరం, తదితర అంశాలలో కళాకారులు ప్రదర్శనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఇందు, శ్రీయ, నిత్యా, వర్షిత, నాగగీతికా, అధ్య, అనన్య, తదితరులు పాల్గొన్నారు.

రమేశ్‌చారికి విశ్వకర్మ లీడర్ అవార్డు

జవహర్‌నగర్, నవంబర్ 14: విశ్వకర్మల అభ్యున్నతికోసం ఉత్తమంగా సేవా కార్యక్రమాలు అందజేసిన బాషపల్లి రమేష్ చారికి విశ్వకర్మ లీడర్ అవార్డు అందుకున్నారు. న్యూ ఢిల్లీలోని అంబేద్కర్‌భవన్‌లో విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో గురువారం విశ్వకర్మ లీడర్ అవార్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జవహర్‌నగర్‌కు చెందిన మేడ్చల్ జిల్లా విశ్వకర్మల సంఘం అధ్యక్షుడు బాషపల్లి రమేష్‌చారి విశ్వకర్మలకు సేవా కార్యక్రమాల్లో ప్రత్యేక ప్రతిభ కనబర్చినందుకు ఎమ్మెల్సీ మధుసూదనాచారి, విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ వ్యవస్థపకులు నీలందుల పుష్పగిరి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీలు మల్లు రవి, ఈటల రాజేందర్, సెంట్రల్ మాజీ బీసీ కమిషనర్ సభ్యులు ఆచారి, గణేష్‌చారి, కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

ఘట్‌కేసర్: పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ పాఠశాలలో జవర్‌లాల్ నెహ్రూ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

ఘట్‌కేసర్ రూరల్: ఘనపూర్‌లో జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



నేరేడ్‌మెట్: హెలెన్ కెల్లర్స్ విద్యాసంస్థలో చిల్డ్రన్స్‌డే వేడుకలు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హెలెన్ కెల్లర్ విద్యాసంస్థల చైర్మన్ పఠాన్ ఉమ్మర్ ఖాన్ తదితరులు హాజరయ్యారు.

ఉప్పల్:హబ్సిగూడలోని సెయింట్ జోసెప్స్ పాఠశాలలో చిల్డ్రన్స్ డే వేడుకల్లో విద్యార్థులు

కాప్రా: విజయా హైస్కూల్‌లో బాలల దినోత్సవానికి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లీగల్ అథారిటీ సర్వీసెస్ కార్యదర్శి, జిల్లా కోర్టు సీనియర్ జడ్జి డి.కిరణ్‌కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను వారు తిలకించారు.

ఉప్పల్: హబ్సిగూడలోని అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్‌లో డాన్స్ చేస్తున్న చిన్నారులు

శామీర్‌పేట: బాలల దినోత్సవం సందర్భంగా తూంకుంట జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు క్రీడా సామాగ్రి, ఆల్ ఇన్ వన్‌లను అందజేస్తున్న డాట్ల ఫౌండేషన్ వలంటీర్లు

మేడ్చల్ కలెక్టరేట్: అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ హరిప్రియ, డీఎంహెచ్ఓ రఘునాథస్వామి, అధికారులు రామ్మోహన్, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.